RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 గురువారం 24 అక్టోబర్ 2024

Digital Edition

## భయపడే వారెవరూ లేరు..





మన సాక్షి గొంతుక డెస్క్ లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులపై ఆయన స్పందించారు. "నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోంది. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. నాపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆగే అందుకు బదులుగానే నేను మాట్లాడాను. ఆయ బాగోతం ప్రజలకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చాను. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తా. మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం. చట్టం, న్యాయం ప్రకారం ముందుకు వెళ్తాం." అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## గంగవ్వతో పై కేసు నమోదు

మన సాక్షి గొంతుక డెస్క్ మైవిలేజ్ షో యూట్యూబ్ ఛానెల్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతమైన ప్రజాధారణ పొంది సెలబ్రిటీ స్టేటస్ పొందిన వ్యక్తి గంగవ్వ. ప్రస్తుతం తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ హౌస్ లో రెండో సారి అడుగుపెట్టి నిలకడైన ఆటతీరుతో రాణిస్తుంది. అయితే జగిత్యాల ఆటవి అధికారులు గంగవ్వతో పాటు మరొక యూట్యూబర్ పై కేసు నమోదు చేశారు. ఇంతకీ ఏమైందంటే..మైవిలేజ్ షో యూట్యూబ్ ఛానెల్ పల్లెటూర్లో మొదలైన మంచి గుర్తింపు పొంది.. సినీ, రాజకీయ ప్రముఖులని ప్రమోషన్స్ కోసం పల్లెబాట పట్టేలా చేసింది. అయితే గతంలో ఓ వీడియో కోసం గంగవ్వతో పాటు సహనటుడు రాజు ఒక చిలకను బంధించి షూటింగ్ చేశారు. దీంతో యూట్యూబ్ ప్రయోజనాల కోసం చిలుకను హింసించి వన్యప్రాణుల రక్షణ చట్టాన్ని ఉల్లంఘించారని జంతు సంరక్షణ కార్యకర్త గౌతమ్.. జగిత్యాల అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో జగిత్యాల ఎఫ్ఆర్ఓ పద్మారావు కేసు నమోదు చేశారు. దీంతో రాజు రూ. 25,000 జరిమానా కట్టినట్లు సమాచారం.



## వయనాడ్ కు ఇద్దరు ఎంపీలు..

మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీవయనాడ్ లోక్సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగా బుధవారం ఆమె నామినేషన్ వేశారు. తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు వెంట రాగా ఆమె నామినేషన్ పత్రాలు సమర్పించారు."నేను 17 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు తొలిసారి నా తండ్రి కోసం ప్రచారంలో పాల్గొన్నాను. 35 ఏళ్ల న రాజకీయ జీవితంలో నా తల్లి, సోదరుడు, నా తోటి నేతల కోసం ప్రచారంలో పాల్గొన్నాను. కానీ నాకోసం ప్రచారంలో పాల్గొనడం ఇదే తొలిసారి. వయనాడ్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న నాకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, నా కుటుంబానికి కృతజ్ఞతలు. మీరు అవకాశం ఇస్తే.. మీకు ప్రాతినిధ్యం వహించడాన్ని నేను గౌరవంగా భావిస్తాను" అనిఆమెవెల్లడించారు.కొద్దినెలల క్రితం వయనాడ్లో కొండచరియలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ ప్రకృతి విపత్తులో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు ఇళ్లు వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వచ్చింది. "నా కళ్లతో ఆ వినాశనాన్ని చూశాను. కుటుంబాలను కోల్పోయిన పిల్లల్ని చూశాను. పిల్లల్ని కోల్పోయిన తల్లుల్ని కలిశాను. సర్వస్వం కోల్పోయిన కుటుంబాలతో మాట్లాడాను. ఇంత కష్టంలోనూ ఒకరికొకరు సహకరించుకోవడం నన్ను ఆశ్చర్యపర్చింది. ఇలాంటి వ్యక్తుల మధ్య భాగం కావడం గొప్ప గౌరవం" అని అన్నారు. ఈ సందర్భంగా తన సోదరిని ఉద్దేశించి ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడారు. "వయనాడ్కు ఇద్దరు ఎంపీలు ఉంటారు. ఒకరు అఫీషియల్, మరొకరు అనఫీషియల్. ఈ ఇద్దరు లోక్సభలో మీ సమస్యలను లెవనెత్తుతారు" అంటూ ప్రియాంక విజయంపై ధీమా వ్యక్తం చేశారు. వయనాడ్లో 2019 లోక్సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్పై 4.3లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు.4.3లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.6లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప ఎన్నికలో ప్రియాంకను ఐదు లక్షల మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేసింది. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతోపాటు వయనాడ్ లోక్సభ ఉప ఎన్నిక నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఇక సుదీర్ఘ కాలం తర్వాత కుమార్తె నామినేషన్ వేళ.. సోనియా కేరళలో పర్యటించారు.



## పేటీఎంకు పెద్ద ఊరట..

మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్ పి సి ఐఆమోద లేఖను పరిశీలిస్తే, రిస్క్ మేనేజ్మెంట్, బహుళ-బ్యాంక్ మార్గదర్శకాలు డేటా భద్రతా నిబంధనలతో సహా ఇతర అవసరమైన సమ్మతిని పేటీఎంఅనుసరించాల్సి ఉంటుందని రెగ్యులేటర్ చెప్పింది. దీనిని అనుసరించి, సంబంధిత అన్ని మార్గదర్శకాలకు అనుగుణంగా..ఆన్లైన్ చెల్లింపు సేవలను అందించే ఫిన్టెక్ సంస్థ పేటీఎం కి శుభవార్త వచ్చింది. నిన్న తన సెప్టెంబర్ త్రైమాసికానికి అద్భుతమైన ఫలితాలను ప్రకటించింది. ఆ తర్వాత కంపెనీకి మరో గుడ్ న్యూస్ వచ్చింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అంటే ఎన్పీసీఐకొత్త యూపీఐ వినియోగదారులను జోడించడానికి పేటీఎం కి ఆమోదం తెలిపింది.ఏడాది ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బీఐచర్యల తర్వాత, పేటీఎంపెద్ద ఉపశమనం పొందింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చివరి పని దినమైన అక్టోబర్ 22న ఒక లేఖను విడుదల చేయడం ద్వారా కొత్త యూపీఐ వినియోగదారులను జోడించడానికి పేటీఎంకు అనుమతి ఇచ్చింది.




## మంత్రులు స్పీడ్ పెంచాలి

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర పడింది.. అయితే, కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు సీఎం చంద్రబాబు.. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చ సాగినట్టుగా తెలుస్తుండగా.. మంత్రులతో చంద్రబాబు సీరియస్ కామెంట్స్ చేశారు.. మంత్రులు ప్రోయాక్టివ్ గా పని చేయలని స్పష్టం చేశారు.. మంత్రులు స్పీడ్ పెంచాలి, అదే సమయంలో సమర్థంగా పని చేయాలంటూ మంత్రులకు క్లాస్ తీసుకున్నారు చంద్రబాబు.. ఇక నుంచి ప్రతిరోజు ముఖ్యమేనంటూ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.. మంత్రులు కూడా తనతో సమానంగా పని చేయగలగలన్న చంద్రబాబు.. ఇంకా కొందరు నిర్లిప్తంగా ఉన్నారని.. ఇలా ఉంటే పని చేయలేరంటూ మంత్రులకు హితవు చెప్పారు.కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర పడింది.. చెత్తపన్ను రద్దు అమలు విధానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.. ఇక, మహిళలకు ఉచిత సిలిండర్ల పంపిణీ పథకంపై కేబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చ సాగింది.. మరోవైపు.. దేవాలయాల పాలకమండలి సభ్యుల సంఖ్యను 15 నుండి 17 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది ఏపీ కేబినెట్ .. ఇద్దరు బ్రాహ్మణులు పాలకమండలిలో ఉండాలనే నిర్ణయానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది.. ఉచితంగా ఇసుక పంపిణీ పథకంలో.. ట్రాక్టర్లు, లారీలతో పాటుగా ఎడ్ల బండ్లలో కూడా ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది.. ఉచిత ఇసుక పూర్తిగా ఉచితం చేసింది ప్రభుత్వం..



## యాదాద్రిఆలయంలో వీడియోలు నిషేధం

మన సాక్షి గొంతుక డెస్క్ యాదాద్రి ఆలయ అధికారులు భక్తులకు షాకిచ్చారు. ఇక నుంచి ఆలయంలో ఫోటోలు, వీడియోలు తీయడం నిషేధిస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఈవిషయాన్ని ఆలయ ఈఓ భాస్కర్రావు అధికారికంగా ప్రకటించారు. తెలంగాణలోని పుణ్యక్షేత్రాలలో యాదాద్రి ఆలయం అత్యంత ముఖ్యమైనది. దేశంలోని అనేక రాష్ట్రాల నుండి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో గుర్తుండిపోయేలా ఫొటోలు, వీడియోలు తీసుకుంటారు. దీనికి ఫుల్ స్టాప్ పెడుతున్నట్లు అధికారులు తెలిపారు. స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆలయ, వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలగకుండా ఫోటోలు, వీడియోలు తీయడాన్ని నిషేధిస్తున్నట్లు ఆలయ అధికారులు చెబుతున్నారు. ఇలాంటి చర్యలపై దేవస్థాన సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఇక నుంచి కొండపై భక్తులు ఫోటోలు, వీడియోలు తీయకూడదని దీనిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు స్పష్టం చేశారు. అయితే స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు మాఢవీధుల్లో ఫ్యామిలీ ఫోటోలు దిగితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. వీటిని దృష్టిలో వుంచుకుని భక్తులు స్వామి వారిని దర్శించుకోవాలని సూచించారు.



# మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండలంలో, కట్కూర్, బండ నాగారం, లక్ష్మాపూర్, బోనకొల్లుర్, కేసిరెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి బచ్చన్నపేట ,పోచన్నపేట, ఆలింపూర్ గ్రామాలలో పిఎసిఎస్, ఐకెపి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం పండించిన నుండి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది తెలిపారు.



గత పాలనలో వ్యవసాయం పనిముట్లపై, ఎరువులపై సబ్సిడీ ఎత్తేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సబ్సిడీలో రైతులకు అందించడం జరిగిందని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల కోసం ఉచిత కరెంటు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్ష పాతి అని మరోసారి నిరూపించుకుందని అన్నారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరలను పంచి ,ఆ చీరలు ఒక్కటి కూడా ఉపయోగపడకుండా పోయాయని, మహిళలను అవమానపరిచారని అన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు పథకం పెట్టి ఈరోజు వారి చుట్టాలింటికి తల్లిదండ్రుల ఇంటికి, పిల్లల వద్దకు ఉచితంగా ప్రయాణం చేస్తూ ఆనందంగా ఉన్నారని అన్నారు. బావ బామ్మర్దులను (హరీష్ రావు కేటీఆర్)ఎర్రగడ్డ ఆసుపత్రికి పంపించాలని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రిని కోరుతున్నట్టుగా తెలియజేశారు. రానున్న రోజుల్లో పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు . ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సీఈఓ బాలస్వామి, ఏపిఎం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, జంగిటివిద్యనాథ్ , అల్వాల ఎల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బేజాడి సిద్ధులు, ఎండి మసూద్,బాలకిషన్ గౌడ్ ,ఆముదాలమల్లారెడ్డి,మహాత్మ చారి, చెరుకూరి శ్రీనివాస్, జ్యోతి భాస్కర్, మట్టి బాలరాజు, మైపాల్ రెడ్డి, ఇప్ప శ్రీధర్ రెడ్డి, ఆకిరెడ్డి శ్రీధర్, తిరుపతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రాజేశం ,ఎద్దు హరీష్, శ్రీకాంత్, బోదాసు స్వామి, చింతల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,

# స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి.

## ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాల్లో మార్పు రాదా?

## ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్



మన సాక్షి గొంతుక / షాద్ నగర్ రంగారెడ్డి జిల్లా: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలంటూ ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్ పాల్గొన్నారు.విద్యార్థులు ర్యాలీగా కలెక్టరేట్‌కి చేరుకున్న సమయంలో, అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్యార క్రాంతి కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్నారని, కాలేజీ యాజమాన్యాలు ఫీజు కట్టాలని విద్యార్థులను వేధిస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వం రూ. 8000 కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా ఉండటంతో పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, 10 నెలల తర్వాత కూడా ఈ సమస్యకు పరిష్కారం లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్ బకాయిలను ఒకేసారి విడుదల చేయాలని గ్యార క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వందలాది విద్యార్థులు, నాయకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్త రమేష్‌కు నివాళులు అర్పించిన బిజెపి

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త రమేష్ ఆకస్మిక మృతి చెందడం తెలిసిన వెంటనే బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆయనకు నివాళులు అర్పించారు. రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.విష్ణువర్ధన్ రెడ్డితో పాటు బిజెపి నాయకులు చేగు సుధాకర్, లక్ష్మణ్ గౌడ్, కాంట సురేందర్, నర్సిములు గౌడ్, వెంకటేష్ గౌడ్, అశోక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు తక్షణమే నెరవేర్చాలి

అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులకు 200 గజాల స్థలం కేటాయించాలి

ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

## టీజేయు మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు



అక్టోబర్23మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని వివిధ పత్రికలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి నిర్మాణానికి సరిపోయే విదంగా సుమారు 200 గజాల స్థలం వుండే విదంగా ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు నిర్మించి జర్నలిస్టులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, పొద్దుగాల లేచిన దగ్గర నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ప్రజా ప్రతినిధుల మరియు ప్రభుత్వ అధికారుల వార్తలను సేకరించి ప్రజలకు తెలియజేసే జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల్లో ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు,అక్రిడేషన్ కార్డ్ తో సంబంధం లేకుండా చిన్న పత్రికలు,పెద్ద పత్రికలు అనే తారతామ్యం చూపకుండా కష్టపడే వర్కింగ్ జర్నలిస్టుల అందరికి న్యాయం చేయాలని కోరారు,

అక్రిడిటేషన్ పేరుతో కొంత మందికే ఇంటి స్థలాలు కేటాయించడం సరికాదు అని అన్నారు,ప్రతి జర్నలిస్ట్ కి స్వంతింటి కల ఒక స్వప్నం అని అది కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,టీజేయూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు,టీజేయూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్,టీజేయూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టీజేయూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్,టీజేయూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్,టీజేయూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్,టీజేయూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్,టీజేయూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు,

# సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## డా.కల్వకుంట్ల సంజయ్



మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 23:కోరుట్ల పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ రాజ్ మరియు ఇంజనీరింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు రోడ్ల నిర్మాణానికి విలువలు అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు.గత ప్రభుత్వంలో మంజూరైన రోడ్లు మరియు బ్రిడ్జీలు త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం చక్కగా నిర్వహించాలని ఎక్కడ చూసినా పారిశుధ్య లోపం కనిపిస్తుందని ఎంపీడీవో లను ఆదేశించారు.ఈ సమావేశంలో కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ, ఇబ్రహీంపట్నం ఎంపీడీవొ చంద్రశేఖర్ , మల్లాపూర్ ఎంపీడీవో జగదీష్ ,మెట్ పల్లి డి.ఇ రాం రెడ్డి , కోరుట్ల డిఇ సత్యనారాయణ ,ఎంపీవోలు, పంచాయతీరాజ్ మరియు ఇంజనీరింగ్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా

# "వీర్లపల్లి శంకర్" ప్రమాణ స్వీకారం

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు హాజరు

## చైర్మన్ వీర్లపల్లి శంకర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన అసెంబ్లీ, శాసనసభ స్పీకర్





మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లో జరిగింది, ఇందులో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మరియు మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా వీర్లపల్లి శంకర్ చైర్మన్‌గా ప్రమాణం చేశారు. చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, తనపై పెట్టిన బాధ్యతను నిష్పక్షపాతంగా నిర్వహిస్తానని, సుమారు 60 ప్రభుత్వ రంగ సంస్థల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి తనకిప్పించిన ఈ అవకాశం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ కొని

# ద్విచక్రవాహన దారుడు మృతి

## మాన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి

గుర్తు తెలియని వాహనం డీ కొని ద్విచక్ర వాహన దారుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేట ప్రభుత్వ దవాఖానా వద్ద బుధవారం చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా... యూసుఫ్ పేట గ్రామానికి చెందిన మహమూద్ మియా (65) బుధవారం యూసుఫ్ పేట నుండి తన ద్విచక్ర వాహనంపై సంతకు కూరగాయల కోసం పాపన్నపేటకు వెళుతున్న క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వెనక నుండి వచ్చిన గుర్తు తెలియని వాహనం కొట్టడంతో కిందపడిన మహమూద్ మియాపై నుండి ఆపకుండా వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు వెంటనే పాపన్నపేట ఎస్ఐకి ఇవ్వడంతో సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# నూతన ఎస్ ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు.



మన సాక్షి గొంతుక, అక్టోబర్ 23. (చెన్నూర్)భీమారం మండలం పోలీస్ స్టేషన్ లో సాధారణ బదిలీలో భాగంగా చెన్నూర్ టౌన్ నుండి భీమారం పోలీస్ స్టేషన్ కి బదిలీ పై వచ్చి నూతన బాధ్యత లు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే.శ్వేత ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, భీమారం మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంతెన. సమ్మయ్య,జోడు.సంపత్, కొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గోదారి.తిరుపతి, దుర్గం.తిరుపతి,దుర్గం. స్వామి,యువనాయకులు లింగాల. మహేందర్, దుబ్బుల.తిరుపతి, సంజీవ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కులు అందించిన

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 23:కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన పి.నరేష్ కు మంజూరైన డెబ్భై ఐదు వేల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును బాధితుడికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందించారు.మెట్పల్లి పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్పల్లి పట్టణానికి చెందిన మార్గం భూదేవికి మంజూరైన ఒక లక్ష యాభై వేళ రూపాయల విలువగల ఎల్ఓసి చెక్కుని అలాగే ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన బి.సాయికుమార్ కి మంజూరైన రెండు లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్యే డా.సంజయ్ అందించారు.ఇట్టి కార్యక్రమంలో పర్ట్ నాయకులు కార్యకర్తలు అధికారులు మరియూ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల హుండీ లెక్కింపు..ఆదాయం ఎంతంటే..?



మాన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గ మాత ఆలయ హుండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ హుండీ ఇన్చార్జ్, సహాయ కమిషనర్ సుధాకర్ రెడ్డి సమక్షంలో లెక్కించారు. కరీంనగర్ కు చెందిన సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది లెక్కించారు. గడిచిన 83 రోజుల హుండీని లెక్కించగా రూ.39,91,361 ఆదాయం సమకూరింది. బంగారం, వెండి ఆభరణాలను తిరిగి హుండీలోనే వేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది ఆధ్వర్యంలో పర్యవేక్షణ కొనసాగింది."



## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కు

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందచేత

మన సాక్షి గొంతుక. అక్టోబర్. 23 ( గంగారం ) గంగారం మండల కేంద్రంలోని బచ్చుల బిక్షం తండ్రి బాలయ్య గ్రామం పందెం గారికి ముఖ్యమంత్రి సహాయానిధి 52500 /- రూపాయల చెక్కును అందించినారు. ఈ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తలు కంటికి రెప్పలా పార్టీ కాపాడుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగారం మండలం మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, ప్రధాన కార్యదర్శి రాధారపు కొమరయ్య జోగా రాహుల్, కొండూరి ప్రకాష్, బచ్చుల రాజేష్, ఆర్ కొమరయ్య తదితరులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు


# చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక మెట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 23:మెట్పల్లి పట్టణం లోని వెంకట్రావు పేట గ్రామ పెద్ద చెరువులో చేప పిల్లలని బుధవారం ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నపుడు చేపలు పట్టే వృత్తిపై ఆధారపడి బతికే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మత్స్యకారులు ఆర్థికంగా బలపడడానికి చేప పిల్లలు ఉచితంగా ఇవ్వడం ప్రారంభించిందని అన్నారు.అదే విధంగా మత్స్యకారులకు ఉచితంగా వాహనాలను అందించారని పేర్కొన్నారు.కాలేశ్వరం నీళ్లతో చెరువులు కళకళ లాడు తున్నాయని తెలిపారు.జూన్ నెలలో విడుదల చేయాల్సిన చేప పిల్లలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అక్టోబర్ లో విడుదల చేయాల్సి వచ్చిందని,కాంగ్రెస్ పార్టీ అసమర్థతకు ఇది నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, మత్స్యశాఖ జిల్లా అధికారి విజయ,డీసీఎఫ్.ఎస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్ , కౌన్సిలర్లు ,మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ సిబ్బంది, గంగపుత్ర సంఘ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు..

# మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్

సభ్యత్వ నమోదు లో పాల్గొన్న కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగిడి కృష్ణారెడ్డి



మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి

బిజెపి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారంస్పెషల్ డ్రైవ్ లో భాగంగా మల్యాల మండలంలో బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగిడి కృష్ణారెడ్డి మల్యాల మండలంలోని గ్రామాల్లోని సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలకు అవగాహన కల్పించారు ప్రతి బూతులో 200 సభ్యత్వాలు తప్పనిసరిగా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎలక్షన్ లో మల్యాల మండలం నుంచి అత్యధిక మెజార్టీ ఇచ్చారు.కాబట్టి సభ్యతలో కూడా అలాగే పని చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగిడి కృష్ణారెడ్డి. జాడి బాల్ రెడ్డి చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ పెరక శ్రవణ్ మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం. మాజీ ఎంపీటీసీ సంఘని రవి. బొమ్మన పరమేష్. తిరుపతి. కొక్కెర మల్లేశం యాదవ్. బుర్ల అనిల్, గుగ్గిళ్ళ గంగరాజం రాజశేఖర్. బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి



మన సాక్షి గొంతుక అక్టోబర్ 23 : కోరుట్ల పట్టణం లోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ మరియు జూనియర్ కళాశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చి దిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదేశించారు.పాఠశాలలో అన్ని వసతులు, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అని ప్రశ్నించారు.. ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ఉపాధ్యా యులను కలెక్టర్ ఆరా తీశారు. కిచెన్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు.నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో

ఆర్డిఓ శ్రీనివాస్ , ఎస్సీ వెల్ఫేర్ రాజు కుమార్,పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే పనులు త్వరగా పూర్తి చేయాలి



మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 23 : ఎన్. హెచ్ 63 నిర్మాణం కోసం చేస్తున్న భూ సేకరణ పనులను అధికారులు సమన్వయంతో త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. బుధ వారం కోరుట్ల మండలం లోని మోహనరావు పేట గ్రామ సమీపం లోని , మరియు జగిత్యాల మండలం లోని తాటి పల్లి గ్రామ శివారులో జాతీయ రహదారుల అధారిటీ అదికారులు చేస్తున్న సర్వేను పరిశీలించి పెండింగ్లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణం రైతులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చేపట్టాలని, ఈ సందర్భంగా జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోతున్న భూమి, ఇండ్లు, కట్టడాలు, బోర్లు, పైపులైన్లు, ఇతర నిర్మాణాలను పరిశీలించి, వాటికి చెల్లించాల్సిన నష్ట పరిహారం అంచన విలువలను ఆయా శాఖల అధికారులు సమన్వ యంతో కలిసి పూర్తి చేయాలన్నారు.ఇప్పటి వరకు చేపట్టిన సర్వేలో భూములు కోల్పోతున్న వారు తెలిపిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులకు అను సరించాల్సిన విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 23 : కోరుట్ల పట్టణంలోని బిలాల్ పుర (21 వార్డ్)లో ఎల్ఆర్ఎస్ అనధికార లే అవుట్ల క్రమ బద్ధీకరణ పనితీరును బుధవారం ప్రభుత్వ భూములను కలెక్టర్ బి.సత్య ప్రసాద్,మెట్పల్లి ఆర్డీఓ శ్రీనివాస్ తో కలిసి ఆకస్మికంగా పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణములో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.